

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 16 జూన్ 2025 | పేజీలు 8




## ధ్వజావరోహణంతో ముగిసిన ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొమ్మిది రోజులు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి.రాత్రి 7-7.30 గంటలకు ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. గరుడ పటాన్ని అవనతం చేసి ధ్వజారోహణం నాడు ఆహ్వానించిన సకల దేవతలను సాగనంపారు. దీంతో ప్రసన్న వేంకటేశ్వరస్వామి

మిగతా 8లో

### అసంతృప్తులతో కనుమరుగవుతున్నా పట్టించుకోని ముఖ్యనేతలు

# సీనియర్లపై.. జూనియర్స్ పెత్తనం..!



**హాట్ టాపిక్‌గా రేణిగుంట మండలం**

**ఉన్నామంటే ఉన్నాం... అన్నట్లుగా ఆ 19 పంచాయతీలో సీనియర్ల పరిస్థితి**

**అధినేతలు దృష్టిపెట్టకపోతే ఆ నియోజక వర్గ పరిస్థితి అంతే సంగతి**

"ముందు వచ్చిన తోక కన్నా వెనకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్లుగా తయారైంది ఆ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలోని జూనియర్ల పెత్తనం. ఎంతో కాలంగా పార్టీని నమ్ము కున్న సీనియర్లను అనగదొక్కి పార్టీకి దూరం చేయ దమే లక్ష్యంగా ఆ ప్రాంతంలో ఆ జూనియర్లు పనిచేస్తున్నారని తెలుస్తుంది. వీరి కారణంగా దాదాపు 19పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ కోసం పని చేసే సీనియర్లంతా దూరమవుతున్నారని సమాచారం. ఏది ఆ జిల్లా ఏది ఆ నియోజకవర్గం అన్న వివరాలను ఒకసారి పరిశీలిస్తే.."

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే, మాజీమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డికి అత్యంత సన్నితులుగా ఉన్న సీనియర్ నాయకులు నేడు ఆయన తనయుడికి మాత్రం క్రమంగా దూరమైపోతున్నారట. అదే ప్రాంతంలోని మండల పార్టీ శ్రేణులు మాత్రం సీనియర్లను ఎమ్మెల్యేకి దూరం చేయడాన్ని జీవించుకోలేకపోతున్నారు. నిన్న మొన్న పుట్టుకొచ్చిన నాయకులే సీనియర్లను ఎమ్మెల్యేకు దూరం చేస్తున్నారా అన్న బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. టీడీపీ పార్టీ 1982 మార్చి 29 ఆవిర్భావం నుండి పసుపు జెండా పట్టుకుని సైకిల్ ఎక్కి ప్రచారం చేసిన ఇప్పటి సీనియర్ నాయకులు కాలగర్భంలో కలిసిపోతున్నారా... కలిసిపోయేలా చేస్తున్నారా..? అనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. రేణిగుంట మండలంలో సీనియర్ నాయకుడు 1985 నుండి సర్పంచ్‌గా మొదలైన ఓ సీనియర్ నాయకుడు ప్రస్థానం ఆయనతోపాటు ఆయన కుటుంబసభ్యురాలు 1996 నుండి 2003 వరకు రాజకీయ ప్రస్థానం. రేణిగుంట మండలంలో పూర్వం తిరుపతి నియోజక

మిగతా 2లో

### రావిగుంటపాడులో కోట్లు కొల్లగొడుతున్న

# మట్టి మాఫియా

**రావిగుంట చెరువును మింగేస్తున్న మట్టి మాఫియా**

**అరకొర అనుమతులతో అక్రమంగా తరలింపు**



**అడ్డూ అదుపు లేకుండా యథేచ్ఛగా తవ్వకాలు**

**కన్నెత్తిచూడని ఇరిగేషన్, మైనింగ్ అధికారులు**

**రాగుంటపాడు నుంచి నాయుడుపేటకు మట్టి తరలింపు**

**ప్రైవేట్ వెంచర్లకు విచ్చలవిడిగా తరలింపు**

**రోడ్డు పేరు చెప్పి విక్రయం**

**కోట్లు గడిస్తున్న దళారులు**

ప్రకృతి అంటేనే పచ్చని చెట్లు, జలవనరుల సమాహారంగా అలరారుతూ ఉంటుంది. కానీ రానున్న రోజుల్లో ఇవన్నీ చరిత్రలో కలిసిపోయేలా కనిపిస్తున్నాయి. మట్టి మాఫియా ధన దాహానికి రావిగుంట చెరువు మాయమైపోతుంది.ఎందుకంటే మట్టి మాఫియా బరితెగించి నిబంధనలకు నిలువునా పాతరేస్తున్నారు. అనుమతుల సంగతి దేవుడెరుగు.. కనీసం ప్రశ్నించేందుకు అధికారులెవరూ ముందుక రాని పరిస్థితుల్లో.. నిరాటంకంగా అక్రమాలను కొనసాగిస్తున్నారు. రావిగుంట చెరువును పిండి చేసేస్తున్నారు. చెరువులను చెరపట్టిస్తున్నారు. రావిగుంట చెరువును కనిపించకుండా మాయం చేస్తున్నారు. ఇష్టారీతిగా తవ్వుకో, అమ్ముకో, తినుకో అని నయా దోపిడీ సూత్రాన్ని పాటిస్తున్నారు అవినీతి కేటుగాళ్లు.

**నాయుడుపేట/చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మట్టి కోసం మట్టి మాఫియా రావిగుంట చెరువును తవ్వేస్తున్నారు. వేలకొద్దీ టిప్పర్ల మట్టిని కోట్ల రూపాయలు విలువచేసే మట్టిని అమ్మేసుకుంటున్నారు. అక్రమంగా తవ్వేసి, రావిగుంట చెరువునే

మిగతా 8లో

## మేర్లపాక టోల్గేట్ వద్ద ఘరానా మోసం

**వాహన దారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న సిబ్బంది**

**పలువురు వాహనదారులకు యాక్సిడెంట్లు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మేర్లపాక టోల్గేట్ భారీ నుండి వాహనదారులు ఆ ప్రాంత ప్రజలను కాపాడాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు. మేధావులు. వాహనదారులు కోరుతున్నారు. టోల్గేట్ సిబ్బంది అవగాహన లోపంతో ఆ ప్రాంత ప్రజలను. వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిసర ప్రాంతాలు వాహనదారులకు నెలకు రూ.350లు కట్టి తర్వాత నెల తర్వాత మిగతా అమౌంటు పేచేయాల్సి వస్తుంది. అయితే మేర్లపాక టోల్గేట్ వద్ద వాహనదారులను దోపిడీ చేస్తున్నారు. నెల పూర్తి కాకుండానే ఫోర్ వీలర్ వాహనదారులు బిల్లు చెల్లించాల్సి వస్తుంది. ప్రభుత్వఅధికారులు వెంటనే స్పందించి వారిపై తగుచర్యలు తీసు కోవాలని కోరుతున్నారు. మేర్లపాక టోల్గేట్ మేనేజ్మెంట్ అనాలోచిత నిర్ణయాలతో వాహనదారులు ఇక్కట్లకు గురవుతున్నారు. టోల్గేట్ సిబ్బంది వాహనదారులకు అవగాహన కల్పించలేక పోతున్నారు. దీని ఫలితంగా వాహనదారులు రక్త

మిగతా 2లో



## మాతమ్మ తిరుణాలలో బొజ్జల బృందమ్మ

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నంపల్లి మాతమ్మ తిరుణాలలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పాల్గొన్నారు. ఎప్పుడు మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెన్నంపల్లి గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల చేతుల్లో "మనమిత్ర" వాట్సాప్ యాప్

**8 రకాల సేవలు అందుబాటులోకి... రైస్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, సవరణలు**

**మనమిత్ర వాట్సాప్ 9552300009... ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు**

**సంక్షేమ పథకాల కోసం సంపన్నుల ఆరాటం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఇక రేషన్ కార్డు సేవలకు ప్రజలు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంట్లో కూర్చొనే అన్ని రకాల సేవలను పొందే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏడాదిన్నర కాలం పాటు రైస్ కార్డుల జారీకి బాలారిష్టాలు తప్పలేదు. ఎన్నికల నోటిఫికేషన్ సాకుతో ఆ ప్రక్రియ దరఖాస్తులతోనే ఆగింది. దీంతో అర్హులైన పేదలకు నిరాశ తప్పలేదు. చంద్రబాబు సర్కారు అధికారంలోకి రావడంతో గత నెల 7వ తేది నుంచి కొత్త రైస్‌కార్డుల జారీకి సంబంధించి మార్గదర్శకాలను కూటమి ప్రభుత్వం జారీ చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా బియ్యం కార్డులకు సంబంధించి 8 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి. కొత్త రేషన్ కార్డు, చేర్పులు, మార్పులు క్షణాల్లో ఎక్కడి నుంచైనా చేసుకునే వెసులుబాటు ఉండడంతో దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. కూటమి సర్కారులో అర్హులైన పేదలందరికీ బియ్యం కార్డులు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో నెల రోజుల వ్యవధిలోనే జిల్లాలో అర్హులైన పేదలు రైస్ కార్డుల మార్పులు, చేర్పులు, సవరణల కోసం దరఖాస్తులు వస్తున్నాయి. ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించాలనే లక్ష్యంతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మనమిత్ర యాప్ అందుబాటులోకి తెచ్చింది. వాట్సాప్‌లో హాయ్ అనే మెసేజ్ పంపితే చాలు మీ మొబైల్ ఫోన్ ద్వారానే దరఖాస్తులు చేసుకొనే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవడంతో దరఖాస్తుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నాయి.

**మనమిత్ర వాట్సాప్ (9552300009) రైస్ కార్డులు సేవలు...** రేషన్ కార్డుల విభజన, అడ్రస్ మార్పులు, కుటుంబ సభ్యుల చేర్పులు, తొలగింపులు, కార్డులు వద్దంటే సరెండర్ వంటి 8 రకాల సేవలను నేరుగా మొబైల్ ఫోన్ ద్వారా దరకాస్తు చేసుకొనే వెసులుబాటు మనమిత్ర వాట్సాప్ సేవలను ప్రభుత్వం కల్పించింది.వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర సేవలకు 9552300009 నెంబర్ కు మెసేజ్ పెడితే చాలు వెంటనే పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయి. మొబైల్ ఫోన్లో మన మిత్ర వాట్సాప్ చాట్‌లోకి వెళ్లి హాయ్ అని టైప్ చేస్తే సేవలను ఎంచుకోండి అని వస్తోంది. దాన్ని క్లిక్ చేస్తే పౌర సేవలను ఎంచుకోండి అనే బాక్సో సివిల్ సప్లయ్ సేవలపై క్లిక్ చేయాలి. అప్పుడు దీపం పథకంలో గ్యాస్ సిలిండర్ స్థితి, రైస్ డ్రా, రైస్ ఈకేవైసీ, రైస్ కార్డు సమర్పణ, రైస్ కార్డులో సభ్యులను జోడించడం, తొలగించడం, తప్పుగా నమోదైన ఆధార్ కార్డు సీడింగ్ సవరణ, రేషన్ కార్డు విభజన దరఖాస్తులు అనే 8 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయి. అందులో మీకు అవసరమైన సేవలను ఎంపిక చేసుకొని వివరాలు పూరించి వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. తరువాత రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారుల విచారణ అనంతరం అర్హులైతే మూడు వారాల్లోగా కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం జారీ చేయనుంది.

**ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు...** రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ఆలోచించింది. రేషన్ కార్డులను ఏటీఎం కార్డుల తరహాలోనే రూపొందించనుంది. అంతేకాకుండా సంక్షేమ పథకాలకు ప్రామాణికంగా ఉన్న రైస్ కార్డును, ఆరోగ్యశ్రీ, సంక్షేమ పథకాలకు వేర్వేరుగా ముద్రించేందుకు కసరత్తు సాగుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా పేదల బియ్యాన్ని చాలా మంది తినక పోవడం లాంటి కారణాల రీత్యా పేదల బియ్యం అక్రమ రవాణాకు దారి తీస్తుంది. ఇలాంటి కారణాల రీత్యా రైస్ కార్డుల ను అర్హులందరికీ ఇస్తూనే, రైస్ వద్దనే వారికి ఆ కార్డును రద్దు చేయనుంది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన స్మార్ట్ కార్డులు రేషన్ కార్డులకు సంబంధం లేకుండా వారికి అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పద్ధతి అమలైతే పేదల బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్టతో పాటు ప్రభుత్వానికి ఆర్థికంగా కొంత వెసులుబాటు కలగనుంది. అంతేకాకుండా కార్డుదారులకు డీలర్ నుంచి ఏదైనా అసౌకర్యం కలిగినా, ఇతర కారణాల రీత్యా ఫిర్యాదులు చేసేందుకు క్యూఆర్ కోడ్ పద్ధతి తేనుంది.




## విద్యుత్ స్తంభం తీగలపై వ్యక్తి మృతి

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయతీ పరిధిలో గమళ్ల పాలెం సమీపంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ స్తంభంపై ఓ వ్యక్తి మృతదేహం వేలాడుతూ కనిపించడంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. తక్షణమే పోలీసులకు, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. మృతుడెవరు..? ఎక్కడి నుంచి వచ్చాడు..? అతడు విద్యుత్ తీగలపై ఎలా ఎక్కాడు..? అన్నదీ ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.ఈ ఘటనపై కోట ఎస్సై పవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.



## సీనియర్లపై జూనియర్స్ పెత్తనం..!

(మొదటిపేజీ తరువాయి)

వర్గంలో ఉన్న సమయంలో 2002 నుండి 2016 వరకు మండల పార్టీ అధ్యక్షుడుగా ఆయన కొనసాగారు. తిరుపతి ఉమ్మడి నియోజకవర్గంలో చదరవాడ కృష్ణమూర్తి ఎమ్మెల్యేగా, నాటి నుండి అప్పటి తుడా చైర్మన్ ఎన్ వి ప్రసాద్ ఉన్న సమయంలో తుడా డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఘనత. 2004 ఎంపీటీసీగా గెలుపొందారు. అనంతరం 2014లో సీనియర్ నాయకుడు సతీమణి జడ్పిటిసి. చెప్పుకుంటూ పోతే వీరే కాకుండా మండల వ్యాప్తంగా ఉన్న 19 పంచాయతీలలో ఇప్పుడు ఉన్న కొందరు జూనియర్ నాయకులు ఆధిపత్య పెత్తనంతో ఇక్కడ మాటలు నియోజకవర్గ అధిష్టానానికి చెబుతూ రాజకీయం తెర లేపుతున్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే తంతు జరిగితే వచ్చే ఏడాది జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలలో పసుపు జెండా కానీ కూటమి జెండా కానీ ఎగిరే పరిస్థితి ఇక్కడ కనిపించడం లేదని తెదేపా పార్టీ విశ్వసినీయ శ్రేణులు భావిస్తున్నాయి. మండలంలో కొందరు జూనియర్ పట్టణస్థాయి మండల జూనియర్ స్థాయి నాయకులు వ్యవహార శైలితో 19 పంచాయతీలలో సరాసరి 10 మంది సీనియర్ నాయకులు పార్టీలో ఉన్నామంటే ఉన్నామంటూ అన్న పరిస్థితి నెలకొంది. ఏదేమైనాప్పటికీ ఇకనైనా నియోజకవర్గ అధినేత స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని సీనియర్లకు సముచిత స్థానం కల్పిస్తే తప్ప త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు 2029 జరిగే సార్వత్రిక ఎన్నికలలో పార్టీ గెలుపు అంత సునాయాసం కాదని ఆ ప్రాంతపు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మేర్లపాక టోల్గేట్ వద్ద ఘరానా మోసం

(మొదటిపేజీ తరువాయి)

గాయాలుతో కిందపడి యాక్సిడెంట్లకు గురవుతున్నారు. టూ వీలర్ వాహనాలకు తగినంత ప్లేసు కేటాయించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. శ్రీకాళహస్తి నుండి తిరుపతికి వెళ్లి రావాలంటే మేర్లపాక టోల్ గేట్ వద్ద 210ం (140ం70) అవుతుంది చాలామంది ఇబ్బంది పడుతున్నారు. శ్రీకాళహస్తి నుంచి 20కిలోమీటర్లు దూరంలో ఉన్న వారికి కూడా టోల్గేట్ ఫీజులు తప్పడం లేదు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలు స్థానిక ఫోర్‌వీలర్ వాహనదారులకు వెసులుబాటును కల్పిస్తూ నెలకు రూ.350లు కట్టినట్లయితే అన్లిమిటెడ్ ట్రిక్స్ అని చెప్పి కట్టించు కుంటున్నారు. కానీ నెల రోజులకు అని చెప్పి కట్టిన రసీదు చూస్తే నెల రోజులకు కాకుండా సుమారు 17 రోజులకు ఇచ్చి భారీ మోసానికి పాల్పడుతున్నారు. ఈ మిగతా ఏడు రోజులు డబ్బును ఎవరికి ఇస్తున్నట్లు ఏమిటి అర్థం కావడం లేదు. దయచేసి సంబంధిత అధికారులు పట్టించు కోవాలని. ఫోర్ వీలర్ వాహన దారులు కోరుతున్నారు. శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి వెళ్లే వాహనాలకు తగున్యాయం చేయాలని కోరారు. టోల్గేట్ ప్రైవేట్ ఏజెన్సీ సిబ్బంది వాహనదారులకు అవగాహన కల్పించడంలో విఫలమవు తున్నారు. సిబ్బంది ఉన్న సెల్ ఫోన్‌లు. వాట్సాప్. పేస్ బుక్ లలో బిజీగా గడుపుతున్నారు. వాహనదారులను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ అధికారులు స్పందించి మేర్లపాక టోల్ గేట్ ప్రైవేట్ ఏజెన్సీ పై చర్యలు తీసుకొని ఆప్రాంత ప్రజలకు. టూ వీలర్. ఫోర్ వీలర్ వాహనదారులకు అన్ని విధాలా మేలు చేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

## నాగరాజు నాయుడుకి ఘనంగా సన్మానం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండల తెలుగుదేశం అధ్యక్షులు పేరం నాగరాజులు నాయుడు, తెలుగు దేశం మండల సీనియర్ నాయకులు పేరం చిరంజీవులు నాయుడుని ఏర్పేడు మండల జనసేన అధ్యక్షులు కిరణ్ కుమార్ రామి శెట్టి మండల జనసేన నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. తెలుదేశం- జనసేన మండల స్థాయి సమన్వయం గురించి చర్చించడం జరిగింది. కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇరువురు ఒకరికొకరు అభినందనలు తెలుపుకోవడం జరిగింది. మునుముందు కూటమి ప్రభుత్వంలో అందరూ సహకరించుకుని క్షేత్ర స్థాయిలో ప్రజలకు అండగా ఉండేలా కార్యాచరణ చేయాలని ఇరువురు మండలాధ్యక్షులు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన ఏర్పేడు మండలం అధ్యక్షులుతో పాటు ఉపాధ్యక్షులు పాడి వంశీకృష్ణ, కావాలి ముని కుమార్, మొరస పవన్ కుమార్, మండల జనసెన నాయకులు శివ శంకర్, సురేంద్ర, మోహన్, నవీన్ , సుధాకర్, విజయ్, డిస్నీ, నాని. కార్యకర్తలు పాల్గొన్నారు.



## వికసిత భారత్ అమృత కాలం

**విశిష్ట కార్యశాల వక్తగా మాట్లాడనున్న జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులునరసింహులు**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** 11 ఏళ్ల కేంద్ర పాలన పై రాజంపేటలో వికసిత భారతదేశపు అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమంఅనే అంశంపై అన్నమయ్య జిల్లా కేంద్ర కార్యాలయంలో బీజేపి ఆధ్వర్యంలో సోమవారం నాడు విశిష్ట కార్యశాల ఘనంగా నిర్వహించడానికి రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్సీ మోర్చా బి నరసింహులు ఇంచార్జిగా ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల ప్రజాహిత పాలనలో దేశం సాధించిన అభివృద్ధి పారదర్శకత ప్రజాసేవా లక్ష్యాలను విశదీకరించాలని ఆదేశించారని జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నరసింహులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



## అటు అభివృద్ధి... ఇటు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన తల్లికి వందనంలో భాగంగా ప్రతి తల్లి అకౌంట్లో నగదు జమ అవుతుందని సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డాక్టర్. నెలవల విజయశ్రీ,పార్టీ క్యాంప్ ఆఫీసు నందు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మంది తల్లులకు నగదు జమవుతుందని, ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు అమ్మకు వందనం పథకం కింద నగదు పడుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 47 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి పడిందని, మిగిలిన విద్యార్థులకు పడలేదని తెలిపారు. మన రాష్ట్రం ఆర్థికంగా వెనకబడి ఉన్నా కూడా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటు అభివృద్ధి ఇటు సంక్షేమం, రాజధాని అయిన అమరావతి, పోలవరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలలో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుంచి అమలవుతుందని, ప్రతి మహిళ జిల్లాలో ఎక్కడైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కలుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం సూపర్ సిక్స్‌లో భాగమేనన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, వెంకట సుబ్బయ్య, మాదవ నాయుడు, ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ జి.విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ జి.విద్యాధరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశమందిరంలో సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చుని ఆ ప్రకటనలో తెలిపారు.



## గూడూరు డీఎస్పీ విచారణ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం, పెద్ద దరఖాస్తు గ్రామంలో ఈనెల 9న జరిగిన సంఘటనపై కేసు నమోదు కాగా ఆదివారం గూడూరు డిఎస్పి గీతకుమారి విచారణ చేపట్టారు. బాధితులు, అధికారుల కథనం మేరకు భూమి లీజు, ఇంటి గొడవ వివాదంలో పెద్ద దరఖాస్తుకు చెందిన కోటపూరి తిరుపాలయ్యపై కోట మండలం, విద్యానగర్‌కు చెందిన మల్లీశ్వరమ్మ కులం పేరుతో దూషించి, నలుగురిలో అవమానిస్తూ, దుర్భాషలాడి, చెప్పుతో కొట్టడంపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు కాగా డిఎస్పి ఆదివారం దరఖాస్తులో పర్యటించారు. ఆమేరకు పలువురు సాక్షులను, పరిసర ప్రాంతాల వారిని విచారించి, వివరాలు సేకరించారు. డీఎస్పీతో పాటు స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య, వీఆర్వో కోటయ్యలు ఉన్నారు. కాగా పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోటపూరి తిరుపాలయ్య కోరారు.



## ఘనంగా నారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ జన్మదిన వేడుకలను నగరంలోని ప్రముఖ హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన అభిమాన నటుడు సుమన్ మాట్లాడుతూ నారాయణ గౌడ్ లాంటి అభిమానులు దొరకడం ఎంతో అదృష్టమని ఏపని చెప్పినా చిరునవ్వుతో ఆస్వాదిస్తాడని,అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటం ఆయన మంచితనానికి నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో నారాయణగౌడ్ మంచి నాయకత్వ లక్షణాలు పునికిపుచ్చుకుంటాడని ఆకాంక్షించారు.తాను నిత్యం సినీ రంగంలో బిజీగా ఉన్నప్పటికీ ఆయన ఆహ్వానం మేరకు ఈరోజు శ్రీవారిని దర్శించుకుని నా చేతుల మీదుగా కేక్ కట్ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అంబేద్కర్ న్యాయ కళాశాల అధినేత డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ నారాయణ గౌడ్ ఎంతోమంది అభిమానులను కలిగి ఉండటం ఆయన మంచితనానికి నిదర్శనమని కొనియాడారు. దంపూరు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ నారాయణ మృదుస్వభావి. అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ సమాజంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును కలిగి ఉండటం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఎస్వియు ఆర్ట్స్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆచార్య పద్మిని మాట్లాడుతూ మా విద్యార్థి నారాయణ గౌడ్ జన్మదిన వేడుకలను పెద్దల సమక్షంలో జరుపుకోవడం గర్వకారణం భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ వేడుకలలో డాక్టర్ వెంకట్‌నారాయణ, డాక్టర్ కిషోర్‌కుమార్ యాదవ్ డాక్టర్ నరేందర్ రెడ్డి, ప్రియవర్ధన బాబు, సురేందర్ నాయుడు, కృష్ణమ నాయుడు, మాధవ, మస్తాన్, చిరంజీవి, నాగవర్ధన్, మునికృష్ణ, గౌడసంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం గౌడ్, బుజ్జమ్మ, కామేశ్వరమ్మ, ప్రభాకర్, ప్రసాద్, స్వప్న, డాక్టర్ ముని రామయ్య పాల్గొన్నారు.



## మల్లాంలో తెదేపా కార్యాలయం ప్రారంభం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లాంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. మాజీ జెడ్పిటిసి దువ్వూరు భారతమ్మ, చిట్టిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో పేదలకు అందుబాటులో కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేచే అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఆదివారం తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్‌నాయుడు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. తాడిమేడు, కోగిలిలో 10 లక్షలు, మల్లాంలో 20 లక్షలు, ఎల్లసిరిలో 15 లక్షలు, యాకశిరిలో 5లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. మల్లాంలో 21.80లక్షలతో రైతు సేవా కేంద్రం, 43.60 లక్షలతో సచివాలయాలం, యాకశిరిలో ఆర్డీఎస్ నిధులతో సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మిషనరీని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు.ఆయా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌కు స్థానిక నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ, మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## 'కళాజ్యోతి' జాతీయ పురస్కారాలు-2025

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 'తెలుగుతేజాలకు కళాభిషేకం' పై జాతీయస్థాయి ద్విశతాధిక కళాకారుల మహోత్సవం భారతీయ తెలుగు రచయితల సమాఖ్య, ఎం.వి. కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రం వేదికగా జాతీయ స్థాయిలో పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు అధ్యయన శాఖలో సహాయాచార్యులుగా పనిచేస్తున్న డా.దొమ్మరాజు యువశ్రీకి తాను విద్యారంగంలో చేస్తున్న సేవలకు, కృషికి గానూ 'కళాజ్యోతి' జాతీయ పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రఖ్యాత సినీనటులు డా. రాజేంద్ర ప్రసాద్, ఉన్నత అతిథి ప్రముఖ సినీగీత రచయిత డా:సుద్దాల అశోక్ తేజ, ప్రధాన అతిథి సర్వేపల్లి రాధాకృష్ణన్ మనుమడు డా:జి.సుబ్రహ్మణ్యం శర్మ, ఎం.వి.శ్రీధర్ రెడ్డి, డా.మద్రిపూడి దేవేంద్రరావు, డా:సి.నారాయణ స్వామి పాల్గొన్నారు.



## అన్ని దానాలలోకెల్లా రక్తదానం గొప్పది

### నారాయణ విద్యాసంస్థల డీజీఎం కొండలరావు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అన్ని దానాలలో కెల్లా రక్తదానం చాలా గొప్పదని తిరుపతి నారాయణ విద్యాసంస్థల డీజీఎం కొండలరావు అభిప్రాయపడ్డారు. ఆదివారం నారాయణ విద్యాసంస్థల అధినేత, రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని డీజీఎం కొండలరావు ఆధ్వర్యంలో నారాయణ ఒలంపియాడ్ స్కూల్‌లో స్విమ్స్ ఆసుపత్రి బృందంచే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తమ విద్యాసంస్థల చైర్మన్ నారాయణ జన్మదినాన్ని సాధారణంగా కాకుండా సమాజానికి సైతంఉపయోగపడే విధంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో దాదాపు 100 మందికి పైగా నారాయణ ఉద్యోగులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం రేణిగుంటలోని అభయ క్షేత్రం నందు మానసిక వికలాంగులకు అలాగే తిరుపతి రుయా ఆసుపత్రి నందు రోగులు వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు: అర్బన్ సీఐ

### అక్రమంగా తరలిస్తున్న 50 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాయుడుపేట అర్బన్ సీఐ బాబి హెచ్చరించారు. నాయుడుపేట పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న 50 బస్తాల రేషన్ బియ్యం నాయుడుపేట పోలీసులు మెరుపు దాడులు చేసి 1950 కేజీలు (50బస్తాలు) విలువచేసే రేషన్ బియ్యాన్ని నాయుడుపేట సీఐ బాబి, ఎస్సై రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపారు నాయుడుపేట అర్బన్ సీఐ బాబి. నాయుడుపేట పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేటి దినపత్రికి సూర్య వరుస కథనాలతో నాయుడుపేట పట్టణ పోలీసులు మెరుపు దాడులు చేసిన వరుసగా రేషన్ బియ్యం పట్టుకొని రేషన్ అక్రమార్కులపై పెద్దయెత్తున దాడులు నిర్వహిస్తున్నారు.అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్నారు నాయుడుపేట సీఐ బాబి. రేషన్ మాఫియాపై నాయుడుపేట సీఐ బాబి నిఘా పెట్టి ఉక్కు పాదం మోపుతున్నారు అర్బన్ సీఐ బాబి. తన దైన శైలిలో తనిఖీలు చేపట్టి కేసులు నమోదుచేశారు. గుట్టుగా తరలిస్తున్నప్రజా పంపిణీ బియ్యం తరలి పోకుండా పట్టుకున్నారు. మళ్ళీ తాజాగా ఆదివారం నాయుడుపేట పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పిడిఎస్ రైస్‌ను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారంతో మెరుపు దాడులు చేసి 50బస్తాలు రేషన్ బియ్యాన్ని దోస్త్ వాహనమును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీఐ బాబి మాట్లాడుతూ అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలించిన అక్రమార్కులను వదిలి పెట్టే ప్రసక్తే లేదని తీవ్రంగా హెచ్చరించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# తల్లికి వందనం పథకం కింద ప్రతి తల్లి అకౌంట్లో జమ అవుతున్న నగదు

## - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

వరదయ్యపాలెం మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన తల్లికి వందనం లో భాగంగా ప్రతి తల్లి అకౌంట్లో నగదు జమఅవుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వరదయ్యపాలెం పార్టీ క్యాంప్ ఆఫీసు నందు మీడియా సమావేశం నందు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 67



లక్షల మంది తల్లులకు నగదు జమవుతుందని, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు అమ్మకు వందనం పథకం కింద నగదు పడుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 47 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి పడిందని, మిగిలిన విద్యార్థులకు పడలేదని తెలిపారు. మన రాష్ట్రం ఆర్థికంగా వెనకబడి ఉన్నా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటు అభివృద్ధి ఇటు సంక్షేమం, రాజధాని అమరావతి, పోలవరం ఇలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలలో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుంచి అమలవుతుందని, ప్రతి మహిళ జిల్లాలో ఎక్కడైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కలుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం సూపర్ సిక్స్ లో భాగమేనని వైసీపీ నాయకులు మాత్రం అసలు సూపర్ సిక్స్ అమలే కాలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని ఇకనైనా అలాంటి అబద్ధపు మాటలు చెప్పడం మానుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంకటహరా హెూమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంకటహరా చతుర్థి సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో ఉన్న శ్రీ అంజంజి గణపతి కన్య మూల గణపతి సన్నిధానం వద్ద దేవస్థానం ముఖ్య అర్చక ఎస్‌ఎంకె శ్రీను గురుకుల్ ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు సంకటహర చతుర్థి హెూమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి దంపతులు, సూపర్డెంట్ నాగభూషణం యాదవ్. ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# రేణుక పరమేశ్వరి మాతమ్మకు పట్టు వస్త్రాలు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని కమ్మకండ్రిగ ఆది ఆంధ్రవాడలో శ్రీ రేణుక పరమేశ్వరి మాతమ్మ ఉత్సవాల సందర్భంగా కమ్మ కండ్రిగ గ్రామానికి చెందిన మచ్చా మోహన్‌బాబు నాయుడు, మచ్చా హరినాయుడు కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించి అమ్మవారికి పట్టు వస్త్రాలను ఆదివారం ఉదయం సమర్పించి, ప్రత్యేక పూజలు



నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవ నిర్వాహకులు గ్రామస్తులు మోహన్‌బాబు నాయుడు, హరి నాయుడును దృశ్యాలువులతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఘనంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఆదివారం తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా నిర్వహించిన "అంకితం నీకే అంకితం" కార్యక్రమంలో రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనటి, జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ యాంకర్, జడ్జి ఇంద్రజ విచ్చేశారు. సినీ నిర్మాత డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, యోగ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యోగేష్, తిరుపతి ఫిలిం సొసైటీ అధ్యక్షుడు వైఎస్.బాబు, చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన కావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గాయని గాయకులు ప్రవస్తి,స్నిగ్ధ,శృతి శ్రావణి,సురభి శ్రావణి,,రేణుకుమార్ నరసింహ,ఉదయ భాస్కర్ తదితరులు వారి గానం ద్వారా సభికలను ఆలరించారు.అనంతరం సినీనటి ఇంద్రజకి తిరుపతి ఫిలిం సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రమణ్యం జన్మదిన సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొనడం తన భాగ్యమని,తిరుపతి ఫిలిం సొసైటీ వారు ఇటువంటి గొప్ప గాయకుల్ని గుర్తుపెట్టుకుని వారి పేరు మీద ఇటువంటి కార్యక్రమాలు ఇంకా నిర్వహించడం గర్వకారణమని అన్నారు.ఎంతోమంది గాయని గాయకులను ప్రేక్షకులకు పరిచయం చేసిన ఘనత ఎస్పీ బాలసుబ్రమణ్యంకి దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తిరుపతి ఫిలిం సొసైటీ తిరుపతికి ఒక బహుమతి అని ఈ వేదికను గాయని గాయకులు అందరూ



వినియోగించుకోవాలని అన్నారు. ప్రముఖ సినీ నిర్మాత ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ సంగీతం అనేది పామర్లను కూడా కదిపి వేసేది.అలాగే సంగీతం ఎన్నో జబ్బులను కూడా నయం చేస్తుందని ప్రవీణ్ అన్నారు. అధ్యక్షుడు వైఎస్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఇంద్రజని ఆహ్వానించడం,ఆమె ఆ కోరికను మన్నించి ఇక్కడికి విచ్చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనమిత్ర దిలీప్ కుమార్ రెడ్డి ఇన్చార్జి సెక్రటరీ శాంతావాణి వైస్ ప్రెసిడెంట్ బుచ్చిబాబు, కోశాధికారి ప్రసాద్ రావు, మధుసూదన్ రెడ్డి గుల్జర్ ఘోస్ట్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో కోనేరు వద్ద వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు ఆదివారంస్వామివారి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు కళ్యాణ మహెూత్సవం ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బోడె రామచంద్ర యాదవ్ కుటుంబ సభ్యులు ఉభయ దారులుగా వ్యవహరించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి అర్చకులు శ్రీ శ్రీనివాస స్వామి శ్రీ లక్ష్మీకాంత్ స్వామి ఆలయ ఉద్యోగి చెంగప్ప నీలకంఠప్ప పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కమ్మ అభ్యుదయ సేవా సంఘం ద్వారా విస్తృత సేవలు : ఎమ్మెల్యే గురుజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కమ్మ అభ్యుదయ సేవా సంఘం, చిత్తూరు ఆధ్వర్యంలో ఆదివారం విజయం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రారంభించారు. పేదలకు అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే ఈ ప్రయత్నాన్ని అభినందించారు. బెంగళూరు కమ్మవారి సంఘం



స్థాయిలో చిత్తూరు కమ్మవారి అభ్యుదయ సేవా సంఘాన్ని అభివృద్ధి చేసి విస్తృతంగా సేవా కార్యక్రమాల నిర్వహించాలని, ఇందుకు అవసరమైన తోడ్పాటు అందిస్తామన్నారు. చిత్తూరులో కమ్మవారి అభ్యుదయ సేవా సంఘం కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వైద్య శిబిరంలో ప్రాథమిక వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా అధికార ప్రతినిధి వి. సురేంద్ర కుమార్, కమ్మవారి అభ్యుదయ సేవా సంఘం ప్రతినిధులు, తిరుపతి అమర హాస్పిటల్ వైద్యులు, స్థానిక ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.




# యోగా దినోత్సవంలో పాల్గొన్న ఆర్టీసీ వైస్ చైర్మన్

**కుప్పం, మేజర్‌న్యూస్:** 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర (మే 21 నుండి జూన్ 21 వరకు) కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రదేశాలలో యోగా కార్యక్రమం అవగాహన నిమిత్తం చేపట్టిన



కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం కుప్పం నియోజక వర్గం కుప్పం మండలం కంగుంది కోటలో యోగా అవగాహన కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.యోగ గురువు బాబు యోగ విశిష్టతను వివరిస్తూ వివిధ ఆసనాలను వేసే పద్ధతిని నేర్పుతూ ఆ ఆసనాల ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిఓ బాలాజీ,విద్యా, మౌలిక సదుపాయాల చైర్మన్ రాజశేఖర్,డాక్టర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు, జనసేన ఇన్చార్జ్ నరేష్ ,ఆర్డీవో శ్రీనివాసులు, కమిషనర్ శ్రీనివాసరావు మరియు నాలుగు మండలాల తాసిల్దారులు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు విద్యార్థులు అధికారులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్ డా. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం జిల్లా కేంద్రం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు రెవిన్యూ డివిజన్ , మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటవరకు ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అందరు కలెక్టరేట్ నందు నిర్వహించే పీజీ ఆర్ ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్‌కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం తప్పక హాజరు కావాలని తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు ఎ1100ఎ (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వాయిదా పడ్డ ప్రజా సమస్యల పరిష్కార వేదిక : పిడి



**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం కడా ఆధ్వర్యంలో సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను వాయి దా వేస్తున్నట్టు పీడి వికాస్ మరమ్మత్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావడానికి వేదికగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక పనిచేస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించాల్సి ఉంది. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల కుప్పం కడా ఆధ్వర్యంలో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. ఈ విషయాన్ని నియోజకవర్గ ప్రజలు గమనించి తమకు సహకరించాలని కోరారు.



## వ్యవసాయ శాఖమంత్రిని సన్మానించిన టిడిపి నేతలు

తిరుపతి, మేజర్‌న్యూస్ : తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ను రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరాయుడు ఆదివారం శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రికి శ్రీవారి ప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని అందజేశారు.



## తల్లికి వందనంపై వైసీపీ విషం కక్కుతుంది: ప్రభుత్వ విప్ శ్రీకాంత్

- ప్రతి తల్లి కళ్లలో మెరిసే మెరుపు, తన బిడ్డ చదువుకు, భవిష్యత్తుకు వేసిన తొలి అడుగుగా భావిస్తుంది
- లక్షల మంది తల్లుల కళ్ళల్లో ఆనందాన్ని, గుండెల్లో భారాన్ని దింపి భరోసాను నింపుతోంది
- విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యకు నిజమైన ఆలయాలుగా మారిన బడులు
- కూటమి యాడాది పాలనలో ఆదర్శవంతంగా విద్యా వ్యవస్థ
- లోకేష్ సవాల్ ను స్వీకరించే ధైర్యం వైసీపీలో ఒక్కరికైనా ఉందా

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సవాల్ స్వీకరించే ధైర్యం వైసీపీలో ఒక్కరికైనా ఉందా అంటూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సవాల్ విసిరారు.తల్లికి వందనం పథకం కింద ఒక్కరోజులో విద్యార్థులకు రూ.10వేల కోట్ల లబ్ది చేకూరడం ఓ రికార్డు అని చెప్పారు. స్కూల్స్ తెరిచిన రోజే పుస్తకాల పంపిణీ, నాణ్యమైన విద్యాకిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లులకు చేకూరే లబ్ధి చూసి ఓర్వలేకనే వైసీపీ విష ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.నిన్నటిదాకా మహిళలను వైసీపీ సైకోలు కించపరిచారని ఇప్పుడు తల్లులు ఆనందంగా ఉండటం చూసి ఓర్వలేకపోతు న్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్, టీచర్ల నియామకంపైనే కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు. ఇదిలా ఉంటే తల్లికి వందనం పథకం కింద రూ.13 వేలు విద్యార్థుల ఖాతాల్లో రూ.2వేలు లోకేష్ ఖాతాలో పడ్డాయని వైసీపీ విమర్శలు చేస్తోంది.దీంతో వైసీపీ తన ఖాతాలోకి డబ్బులు వచ్చినట్టు రుజువు చేయాలని లేదంటే తీవ్రపరిణామాలు ఉంటాయని లోకేష్ వార్నింగ్ ఇచ్చారు.ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారు.రూ.2 వేలు లోకేష్ బాబు జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడుఆరోపణలు చేస్తున్నారు. వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు.అంటే రూ.2 వేలు మీ జేబుల్లోకి పో యాయా? తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా? మీ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుంది.కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మీరు మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా. కేజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అంది స్తాను.. ఎంతవరకు చదవుకుంటే అంతవరకు చదివిస్తాను.. మేనమామగా చెబుతున్నాను" అని మాటలు చెప్పి బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు చెందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసింది మీరు కాదా 2019 ఎన్నికల ప్రచారంలో "మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఇస్తాము" అంటూ ప్రచారం చేయలేదా ? అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికే రూ.13వేలు ఇస్తామంటూ నాలుక మడతబెట్టారు.18,55,760 మంది తల్లులకు ఒక్కరే సంతానం. ఆ బిడ్డనే తన ప్రపంచంగా, తన ఆశలకు నిలువుటద్దంగా భావిం చేవారు ఆ తల్లులు. రూ.13,000 జమ అయ్యింది అని సందేశం వచ్చినప్పుడు, ఆ తల్లి కళ్లలో మెరిసే మెరుపు, తన బిడ్డ చదువుకు, భవిష్యత్తుకు వేసిన తొలి అడుగుగా భావిస్తుంది. ఆ లక్షలాది తల్లుల కళ్ళల్లో ఆనందాన్ని, గుండెల్లో భారాన్ని దింపి భరోసాను నింపుతోంది. 14,55,322 మంది తల్లులకు ఇద్దరేసి బిడ్డలు. అంటే 29,10,644 మంది చిన్నారులు. ఇద్దరు పిల్లలను పెంచడం, వారి అవసరాలు తీర్చడం ఎంత కష్టమో ఆ తల్లులకే తెలుసు. రూ.26,000 డబ్బు జమ అయినప్పుడు, "కష్టాలు తీరాయి, ఇద్దరినీ బాగా చూసుకోగలను" అనే తృప్తి వారి ముఖాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. 2,10,684 మంది తల్లులకు ముగ్గురు పిల్లలు (మొత్తం 6,32,052 మంది పిల్లలు), అలాగే 20,053 మంది తల్లులకు నలుగురు పిల్లలు (మొత్తం 80,212 మంది పిల్లలు) ఉన్నారు. ఇంత మంది పిల్లలను పెంచే తల్లులు పడే కష్టం వర్ణనాతీతం. ఇంట్లో ఎక్కువ మంది బిడ్డలుంటే అంత మందికి తల్లులకు వందనం చెప్పాలి. వారి కష్టం, త్యాగం గొప్పవి. వారికి రూ.39000, రూ.52,000 బ్యాంకు ఖాతాలో జమ అయినప్పుడు, అది వారికి కేవలం డబ్బుగా కనిపించదు. అది వారి కన్నీళ్లను తుడిచే వరదహస్తంగా.. పిల్లలు పస్తులు వుండకుండా, వారి చదువులు ఆగిపోకుండా చూసుకోగలుగుతాం అని కలిగే ఊరట వెలకట్టలేనిది. తల్లికి వందనం అనేది డబ్బుగా కన్నా.. వారి కళ్ళల్లో కనిపించే ఆనందం, గుండెల్లో నిండిన ప్రేమ, భవిష్యత్తుపై వారికి కలిగే నమ్మకం, మన మనసుతో చూస్తే మనకూ ఓ తృప్తి. ఇది లక్షలాది కుటుంబాల్లో వెలిగించిన ఆశల దీపం. ఈ క్రెడిట్ మెసేజ్‌లు కేవలం బ్యాంక్ లావాదేవీలు కావు. తల్లుల ముఖాల్లో కనిపించే ఆ ప్రశాంతతే, ఈ పథకం విజయాన్ని చాటుతోంది. సంతానం ఇక భారం కాదు అని అందరూ గర్వంగా చూస్తుంటే.. సంతోషాన్ని ఇచ్చే రోజులు చంద్రబాబు నాయుడు, ఆయన బిడ్డ నారా లోకేష్ మనకోసం తెచ్చారు అనే భావన కలుగుతోంది తల్లుల్లో అని కంచర్ల శ్రీకాంత్ అన్నారు.

## గంగమ్మ జాతరలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మండలం మున్సిపల్ పరిధిలో జరిగిన గంగమ్మ జాతర్లకు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు.పలమనేరు మున్సిపాలిటీ నీళ్ళకుంట గ్రామంలో గంగమ్మ జాతర ఘనంగా జరిగింది. ఈ జాతరకు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన అమ్మవారి పూజలో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని కొలమాసన పల్లి పంచాయతీ దుగ్గినవారిపల్లిలో జరిగిన గంగమ్మ జాతరలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా ఉండేలా ఆ అమ్మవారి చల్లని చూపు మనపై చూపాలని ఆయన వేడుకున్నారు. జాతర నిర్వాహకులు ఆయన్ను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజే శారు. ఈ కార్యక్రమాలలో పట్టణ నాయకులు గిరిబాబు, శ్రీనివాసులు, సుధాకర్, శంకరాయ్య, పురుషోత్తం, మండల నాయకులు వెంకట రత్నం,గణేష్, దిలీప్, రామూర్తి నాయుడు,భాస్కర్,హేమ సుందరం, నరేష్ రెడ్డి, వినోద్, వెంకటేష్, దయ, అమరనాథ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.





## తెలుగు తేజాలకు కళాభిషేకం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారతీయ తెలుగు రచయితల సమాఖ్య, ఎం.వి. కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన "తెలుగు తేజాలకు కళాభిషేకం" కళాకారుల సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సినీనటులు డా. జి.రాజేంద్రప్రసాద్‌ని, ప్రముఖ సినీ గీతరచయిత డా. సుద్దాల అశోక్ తేజని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందించారు.



## మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకారం మామిడి కాయలకు గిట్టుబాటు ధరను ఫ్యాక్టరీ యజమాని ఇవ్వాలని మామిడి రైతులు కోరారు. పలుదఫాలుగా చర్చలు జరిపిన అనంతరం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు, ఎంపీలు ముగ్గురు జిల్లా కలెక్టర్ కలిసి చిత్తూరులో మామిడి సంఘ రైతు సమావేశం జరిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రైతుకు తోతాపూరి కాయలకు ఒక టన్నుకు 12 వేల రూపాయలు ధర నిర్ణయించారని రైతులు తెలిపారు.దీంతో ఫ్యాక్టరీ యజమానులు 12 రూపాయలు ఇవ్వడానికి మాకు కుదరదు గిట్టుబాటు కాదని తమకు నష్టం వస్తుందని వాళ్ళ విన్నపం మేరకు ఫ్యాక్టరీ యజమానులు ఎనిమిది రూపాయలు, ప్రభుత్వం నాలుగు రూపాయలు ఇచ్చేటుగా కలెక్టర్ చర్చలు జరిపి నిర్ణయించారన్నారు. ప్రస్తుతం ఫ్యాక్టరీ యజమానులు ఆ ఎనిమిది రూపాయలు కూడా ఇవ్వకుండా ఆరు వేల రూపాయలు ఇస్తామని, లేదంటే మీ మామిడి కాయలు మీరు తీసుకోండని రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అందువల్ల జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మామిడి కాయలకు ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఫ్యాక్టరీ యజమానులు ఎనిమిది రూపాయలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కేబీఆర్ పురం మామిడి రైతు సంఘం తరపున పుత్తూరు మండల రైతు సంఘం తరపున అందరూ కోరుతున్నామన్నారు. ఫ్యాక్టరీ యజమానులు కొంతమంది రైతులకు చేస్తున్న మోసానికి నిరసనగా ఆదివారం కేబీఆర్ పురం గ్రామంలో మామిడి రైతులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి రైతులు రవి వర్మ కేశవులు, ఉపేంద్ర వర్మ,ఓబుల్ రాజు, ఏ. కుప్ప మందిని వెంకటరామయ్య లోకేష్, వెంకటేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యంకు కళాజ్యోతి పురస్కారం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** భారతీయ తెలుగు రచయితల సమాఖ్య ఎం.వి కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన ఒకసారి కార్యక్రమంలో తెలుగు తేజాలకు పాలాభిషేకం నిర్వహించారు. జాతీయ కళాకారుల మహోత్సవం భారతీయ తెలుగు రచయిత సమాఖ్య ఎం.వి కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ వారి చేతుల మీదగా పెద్దపంజాణి మండలం పొట్టగానిపల్లి గ్రామానికి చెందిన కళాకారుడు సుబ్రహ్మణ్యంను సినీ ప్రముఖ కళాకారుడు రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా సన్మానించి కళాజ్యోతి జాతీయ పుష్కరాన్ని అందించారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో యోగా



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణంలో ఆలయ సిబ్బంది అర్చకులు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## బోయకొండపై తరగని భక్తుల రద్దీ



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం బోయకొండపై ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ ఇతర ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు కొండకు తరలివచ్చారు. దీంతో ఎక్కడ చూసినా భక్త జన సందోహం నెలకొని ఉంది. ముఖ్యంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూ లైన్ లన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కొండ దినాన్ని పురస్కరించుకుని ఉదయాన్నే అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో గంగమ్మకు విశేషాలు అభిషేకము అలంకరణ గావించారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం క్యూలైన్లలో పెద్ద భోగం చిన్న భోగం వద్ద కొండ కింద యాత్రికుల వసతి సౌకర్యాలను సమకూర్చారు. ఆలయ అధికార ఆర్చక సిబ్బంది సేవలందించారు.

## వైభవంగా ముగిసిన మాతమ్మ తిరునాళ్ళు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక తూర్పు అరుంధతి వాడలో వెలసిన మాతమ్మ తిరుణాల సందర్భంగా ఆదివారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భక్తిశ్రద్ధలతో మహిళలు పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం 6 గంటలకు ఆలయం వద్ద అగ్నిగుండ ప్రవేశం వైభవంగా నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుద్దీపన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాతమ్మ తిరుణాల కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కిట్లు పంపిణీ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణి కార్యక్రమం పలు గ్రామాలకు స్వయంగా వెళ్లి జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు సభ్యత్వం కిట్లను ఇవ్వడంతో పాటు పార్టీ ఇచ్చేటువంటి భరోసా గురించి సభ్యులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ప్రదీప్ కుమార్, మహేష్, మనీ, పేట చిరంజీవి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని యండి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహన ప్రియ ఆధ్వర్యంలో నారాయణాద్రి హాస్పిటల్స్ వారి సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలొ 100 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అరవై మందికి ఉచితంగా ఈసిజి తీసి తగిన వైద్య సహాయమందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారయణాద్రి హాస్పిటల్ వైద్య బృందం డా కీర్తన, దీన కుమార్ ప్రియ, తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో వైద్యులను సంప్రదించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించి వైద్య సహాయం చేస్తామని సర్పంచ్ తెలిపారు.

## అన్నదాత సుఖీభవకు ఈకేవైసి తప్పనిసరి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు అన్నదాత సుఖీభవ కోసం వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రం సిబ్బంది వద్దకు వెళ్లి వేలి ముద్రలు వేసి ధృవీకరించుకుంటేనే అన్నదాత సుఖీభవ సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుందని మండల వ్యవసాయ అధికారి యన్. సురేంద్ర రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక రైతు కుటుంబానికి సంవత్సరానికి 20 వేలు రూపాయలు జమ చేస్తుందని తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం వాటాగా 14 వేలు రూపాయలు. కేంద్ర ప్రభుత్వం వాటాగా 6 వేలు రూపాయలు రైతు ఖాతాలకు జమచస్తుంది అని తెలిపారు. మండలంలోని 41 రెవెన్యూ గ్రామాలలో 5755 మంది రైతులు అర్హులుగా ఉన్నారని ఆయన తెలియజేశారు. అర్హులు జాబితా రెవెన్యూ గ్రామం ప్రకారం రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకుల వద్ద ధృవీకరించుకొని ఈ నెల 20 వ తేదీ లోపల ఈ-కెవైసి తప్పనిసరిగా చేసుకోవాలని, చేసుకోకపోతే అన్నదాత సుఖీభవ సొమ్ము జమకావని తెలిపారు.

# ముఖ్యమంత్రి ఆదేశాలతో డంపింగ్ యార్డు ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు

**- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా చెత్త తొలగింపుకు శ్రీకారం**
**- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ను డంపింగ్ యార్డ్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు మున్సిపల్ శాఖ కసరత్తు చేస్తుంది. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పంలో పట్టణంలో డంపింగ్ యార్డు ప్రక్షాళన చేసేందుకు నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ లో 20 వేల టన్నుల చెత్త బుట్టలు బుట్టలుగా పేరుకుపోయిన చెత్తలను స్వచ్ఛ



ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ లెగసి వేస్టేజ్ చెత్తను తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు మొట్టమొదటిగా కుప్పం పరిపాలిక సంఘం పరిధిలో మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. గత పది రోజుల నుంచి ఈ ప్రాసెస్ జరుగుతుందని..జూన్ ఆకరికల్లా డంపింగ్ చెత్త తొలగింపు పూర్తి చేస్తామని తెలిపారు. కుప్పం పురపాలక సంఘ పరిధిలో రోజుకి 20 టన్నుల చెత్త వస్తుందని డంపింగ్ యార్డ్ కు తరలించకుండా ఇళ్ల వద్దే వాటిని వేరు చేసే ప్రత్యామ్నాయ పద్ధతులతో ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డల విధానానికి స్వస్తి పలికి ఇకపై సేకరించే చెత్తకు ఇళ్ల వద్దే శాస్త్రీయ విధానంలో శుద్ధి చేసేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు అని చెప్పారు. డంపింగ్ యార్డ్ రహిత రాష్ట్రంగా చేయాలనుకున్న కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా టెండర్లు పిలిచి డంపింగ్ యార్డు చెత్త నిలవలను కరిగించేస్తుంది. కొన్ని సంవత్సరాలుగా నిల్వ ఉన్న చెత్తను ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా చెత్తను తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం పట్టణంలో పనులు వేగంగా సాగుతున్నాయి. అంతేకాకుండా ఇకపై వచ్చే చెత్తను నేరుగా డంపింగ్ యార్డ్ కు తరలించకుండా ఇళ్ల వద్దే వాటిని వేరు చేసే ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు.

## పచ్చికాపలంలో అలరించిన దుర్యోధన వద

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పచ్చికాపలం 95వ మహాభారతం యజ్ఞ కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన ఆదివారం దుర్యోధన వద కార్యక్రమం పలువురిని అలరింపజేసింది. గంగ మడుగులో దాగి ఉన్న దుర్యోధనుని భీముని వేషదారుడు లాక్కుని వస్తున్న ఘటన ను పలువురిని ఆకర్షించింది. దుర్యోధనుని బొమ్మ వద్దకు తీసుకుని వచ్చి దుర్యోధనుడు, భీముడు వేషధారులు పద్యాలు, పాటలు ఆలపించారు. చివరకు దుర్యోధనుడు, భీముడు తలపడుతూ దుర్యోధనుని వధించిన ఘటన పలువురిని అలరింపజేసింది. దుర్యోధన వద కార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు ఇతర మండలాల నుండి ప్రజలు తరలివచ్చారు అదేవిధంగా మండలంలోని చెంచుగుడి మహాభారతం ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన వద కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దుర్యోధనుని వధ అనంతరం దుర్యోధనుని మట్టి ప్రతిమను భక్తులు తీసుకొని వెళ్ళి తమ ఇళ్లల్లో నిలువ చేశారు. దుర్యోధనుని మట్టితో అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయన్న భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆదివారం సాయంత్రం ద్రౌపది దేవి అమ్మవారు అగ్నిగుండ ప్రవేశం చేయడంతో భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేసి తమ భక్తిని చాటుకున్నారు. అగ్నిగుండ ప్రవేశం అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.





## మామిడి రైతులకు గిట్టబాటు ధర కల్పించండి

**- వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి వి.కోట సమస్యలు**

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట మండల రైతుల సమస్యలను పరిష్కరించాలంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడును వి.కోట మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్ ఆధ్వర్యంలో టిడిపి నేతలు కలసి వినతి పత్రం సమర్పించారు. ఒక్కరోజు చిత్తూరు జిల్లా పర్యటనకు శనివారం విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి మండల రైతుల సమస్యలను విన్నవించారు. వి.కోటలో మామిడికాయల రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు అవసరమైన మేరకు వేరుశనగ విత్తనాలు అందించాలని నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మండలంలో రైతులు అధిక భాగం వర్షాలపై ఆధారపడి వేరుశనగ పండిస్తుంటారని ఒక రైతుకు ఒక బస్తా వేరుశనగ విత్తన కాయలు సరిపోనందున రైతులకు అవసరమైన మేరకు వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేయాలని వారు కోరారు. అదేవిధంగా మండలంలో ఉపాధి హామీ పథకం కింద విస్తారంగా మామిడి తోటలు నాటడం జరిగిందని,మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని విన్నవించారు. పడమట సరిహద్దు ప్రాంతాలతో పాటు వీకోట, బైరెడ్డిపల్లి మండల పరిసర ప్రాంతాల్లో మామిడిపై ఆధారపడ్డ రైతులకు మెరుగైన గిట్టు బాటు ధర కల్పించాలని తెలుగుదేశం పార్టీ నేతలు మంత్రిని కోరారు. వీటితో పాటు మండల పరిధిలోని దీర్ఘకాలిక రైతుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని వారికి విన్నవించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి, మురుగేష్, చందు, జనార్దన్ రెడ్డి, కోదండ తదితరులు మంత్రిని కలిశారు.

## జిల్లా సాహిత్య చరిత్రలో పుంగనూరు కవుల పాత్ర ప్రశంసనీయం

**- ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** భారతీయ తెలుగు రచయితల సమాఖ్య ఎంబి కేశవ రెడ్డి స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరులో జరిగిన కళా జ్యోతి జాతీయ పురస్కారాలరచయితల సన్మాన కార్యక్రమంలో సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ జిల్లా సాహిత్య చరిత్రలో పుంగునూరు కవుల పాత్ర ప్రశంసనీయమన్నారు దశాబ్దాలకు ముందు నుంచి చిత్తూరు జిల్లా పుంగనూరులో సాహితీ సౌరభాలు వెల్లివిరిశాయని వ్యాఖ్యానించారు బాడాల రామకవి శ్రీనివాసపురం సోదరులు సమాజానికి ఆదర్శంగా నిలిచాలని అనేక రచనలు చేశారన్నారు ఈ సందర్భంగా పుంగనూరు రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నాగరాజ పరాంకుశ ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రాజు రచయితలు హసీనా బేగం గాయత్రి స్రవంతి లను సంఘ అధ్యక్షులు ఎంవి శ్రీధర్ రెడ్డి సమాఖ్య జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సి నారాయణస్వామి వ్యవస్థాపకులు మద్రిపూడి దేవేంద్రరావులు లకుకళాజ్యోతి జాతీయ స్థాయి పురస్కారాలు అందించి సన్మానించారు.

## చిత్తూరు జిల్లా జూనియర్ ఫుట్ బాల్ జట్టు ఎంపిక

**పలమనేరు, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లాకు చెందిన జూనియర్ కోటా ఫుట్ బాల్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి, కార్యదర్శి కిశోర్ తెలిపారు. ఆదివారం పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిపిన సెలెక్షన్స్ లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సి.ఎస్ నవీన్ కుమార్, అంజాద్, జలాల్, కోచ్ విక్కీకిరణ్, జాకీర్, సాగర్, హరీష్ పాల్గొన్నారు.





## మాతంగి వేషం అలంకరణలో శ్రీ మిట్ట గంగమ్మను దర్శించుకున్న భక్తులు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలోని శ్రీ మిట్ట గంగమ్మ ఆలయంలో గంగ జాతర సందర్భంగా, అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి,పట్టు వస్త్రములు కట్టి,బంగారు ఆభరణాలు,సువాసనలు వెదజల్లే పుష్పాలతో అలంకరించి,ధూప, దీప, నైవేద్య ,కర్పూర హారతులు ఇచ్చి,భక్తులకు దర్శన ఏర్పాటు గావించిరి. శ్రీమిట్ట గంగమ్మ జాతర సందర్భంగా భక్తులు ఆదివారం సాయంత్రం మాతంగి వేషం వేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయమునకు వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, అర్చకులు సుబ్బు స్వామి, భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఉగ్రాణం సుబ్రహ్మణ్యం రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు కాపు వీధి సునీల్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ వాహనాలు తనిఖీ చేసిన సీఐ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రైవేట్ కాన్వెంట్, కాలేజీ వాహనాలను శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆది వారం తనిఖీ చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో పాఠశా లలు, కాలేజీలు పున ప్రారంభించడం జరిగింది. ఈ నేపథ్యంలో స్కూలుకు సంబంధించిన వాహనాలుకు తగిన పత్రాలను తనిఖీ చేసి, డ్రైవర్లకు తగిన సూచనలు చేయడం జరిగింది. వాహన డ్రైవర్లు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండవలెను. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపై తగు కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వైభవంగా ముగిసిన అగ్నిగుండ ప్రవేశం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొల్లాగుంట పంచాయతీలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా ఆదివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం దుర్యోధన దుశ్శాసన వధ యుద్ధఘట్టన్ని వివరించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం వైభవంగా అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిన లారీ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని నేషనల్ హైవే జంక్షన్ వద్ద ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న లారీ డివైడర్ను ఢీకొట్టి అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. పూర్తి వివరాల్లోకి వెళితే నాయుడుపేటలోని నేషనల్ హైవే జంక్షన్ వద్ద నెల్లూరు నుంచి చెన్నైకి వెళుతున్న లారీ శనివారం రాత్రి అదుపు తప్పి డివైడర్ను ఢీ కొట్టింది. కృష్ణపట్నం పోర్టు రోడ్డు నిర్మాణ క్రమంలో ఇటీవల హైవే మీద బారికేడ్లు ఏర్పాటు చేశారు. డ్రైవర్ వాటిని గమనించకపోవడంతో ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఘటనా సమయంలో ఎవ్వరికీ ఎలాంటి ప్రాణ నష్టం కలగలేదు.

## నేటి నుంచి డిగ్రీ కళాశాలల ప్రారంభం

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** జూన్ 16వ తేదీ సోమవారం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరు ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ నూతన విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులందరికీ డబుల్ మేజర్ విద్యా విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రారంభించినదని, బీకాం, బిఎ, బిఎస్సి తదితర కోర్సుల్లో రెండు ప్రధానమైన సబ్జెక్టులతో కూడిన డబుల్ మేజర్ విధానం అమలు లోకి రానున్నదని తెలిపారు. గత నెల మే 16వ తేదీలో అన్ని పరీక్షలు పూర్తయ్యాయని, ఇంటర్మీడియట్ పాస్ అయినటువంటి విద్యార్థిని విద్యార్థులు అందరూ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి ప్రవేశాలు మొదలవుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

## తైక్వాండో క్రీడాకారులకు ప్రమోషన్ బెల్ట్ టెస్ట్




**తిరుపతి మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీదేవి కాంప్లెక్స్ లోని తైక్వాండో ట్రైనింగ్ సెంటర్ లో ఆదివారం క్రీడాకారులకు ప్రమోషన్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రమోషన్ బెల్ టెస్ట్‌కు పరిశీలకులుగా విచ్చేసిన మాస్టర్ కె.గోపి నాయు డు పర్యవేక్షణలో జరిగింది. మొత్తం 25 మందికి ప్రమోషన్ బెల్ టెస్ట్ నిర్వహించగా ఇందులో 10 మంది శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది పాల్గొని వివిధ బెల్టులు పొందడం ఆదర్శనీయమని తైక్వాండో సెంటర్ నిర్వాహకురాలు పి.గీతా తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సత్య చేతుల మీదుగా పలు వురికి వివిధ బెల్టులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కోచ్ లు భవ్య, రమ్య పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్లను నిర్లక్ష్యం చేయడం చట్ట రీత్యా నేరం

### - జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఎం. లిఖిత




**పలమనేరు, మేజర్‌న్యూస్:** సీనియర్ సిటిజన్ యాక్ట్, 2007 ప్రకారం ఎవరైనా తన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన, వేధించినా చట్టరీత్యా నేరమని పలమనేరు జూనియర్ సివిల్ జడ్జి ఎం. లిఖిత అన్నారు.ఆదివారం పలమనేరు పట్టణంలోని పలమనేరు పరిరక్షణ సమితి కార్యాలయంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 2007వ సంవత్సరం వయోవృద్ధుల కోసం సీనియర్ సిటిజన్ల కోసం వారి రక్షణ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా పిల్లలు తమ తల్లిదండ్రుల నుండి ఆస్తులను రాయించుకొని నిరాదరణ చేస్తే, తిరిగి ఈ చట్టం ద్వారా సదరు ఆస్తులను, తల్లిదండ్రులు వారి పిల్లల నుండి ఈ చట్టప్రకారం ప్రభుత్వం ఏర్పాటుచేసిన ట్రిబ్యూనల్లను ఆశ్రయించి తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని తెలిపారు. సీనియర్ సిటిజెన్లకు, వయోవృద్ధులకు పోషణ, సంరక్షణ, వైద్య సేవలు, నివాస సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత వారి పిల్లలపై ఉందన్నారు. పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్ మాట్లాడుతూ.... సీనియర్ సిటిజెన్లను, వయోవృద్ధులను సంరక్షించాల్సిన బాధ్యత వారి పిల్లలతోపాటు మనుమల్లు, మనమరాళ్లు, కోడళ్ళకు కూడా బాధ్యత ఉందన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారందరూ సీనియర్ సిటిజెన్లుగా గుర్తింపబడతారని, తమ వయస్సు నిర్ధారణ పత్రాలను తీసుకెళ్లి సమీపంలోని గ్రామ సచివాలయ కార్యాలయాలలో కూడా సీనియర్ సిటిజన్ కార్డులు పొందవచ్చు అన్నారు. బాధితులు ఎక్కడ నివాసం ఉంటే ఆ ప్రాంతంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని న్యాయం కోసం ఆశ్రయించవచ్చు అన్నారు.ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది అరిఫుల్ల ఖాన్, పలమనేరు పట్టణ సబ్-ఇన్స్పెక్టర్ స్వర్ణతేజ, పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం , పి. పి. యస్. సభ్యులు ఆనందబాబు, సిద్దయ్య, నరసింహులు, శ్రీపురం సీతారామయ్య ఇతర ఎన్జీవో సభ్యులు, పి పి ఎస్ సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉలవచేనులో పోలీసుల బృందం కార్డన్ సెర్చ్

### - పలు ద్విచక్ర వాహనాల రికార్డులు పరిశీలన

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు ఉలవచేను కాలనీలో స్థానిక పోలీసు బృందం కార్డన్ సెర్చ్ నిర్వహించింది.స్థానిక సీఐ మురళినాయుడు సూచన మేరకు ఆదివారం ఉదయం ఎస్ఐ రామస్వామి ఆధ్వర్యంలో పలువురు పోలీసులు ఉలవచేను ప్రాంతాన్ని చుట్టుముట్టి సోదాలు నిర్వహించారు.ప్రధానంగా ద్విచక్ర వాహనాలకు సంబంధించిన రికార్డులను ఎస్ఐ రామస్వామి పరిశీలించడంతోపాటు వారి నివాసం సంబంధించిన ఆధార్ కార్డును కూడా పరిశీలించారు. కొన్ని ద్విచక్ర వాహనాలకు సరైన రికార్డులు లేకపోవడంతో జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి మాట్లాడుతూ అపరి చిత వ్యక్తులు ఉలవచేను కాలనీలోకి ప్రవేశించి తిష్ట వేసిన, అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకున్న వెంటనే సమాచారం పోలీసులకు ఇవ్వాలని కోరారు. అలాగే వాహనాలు సంబంధించి వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు,వాహన రికార్డులను తప్పనిసరిగా అందు బాటులో ఉంచుకోవాలని వాహనదారులకు అవగాహన కల్పించారు. దీంతోపాటు ప్రతి ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్ నాయుడు, హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్, భాస్కర్, శ్రీధర్, కానిస్టేబుల్ చెల్లయ్య పాల్గొన్నారు.

## తొట్టంబేడు ఎస్ఐగా రామాంజనేయులు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్య తలు ఇ.రామాంజనేయులు స్వీకరిం చారు. తొట్టంబేడు పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**బంగారుపాళ్యం మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని. వేపనపల్లి గ్రామానికి చెందిన జి.రవి వయస్సు 52 సంవత్సరాలు తండ్రి( లేట్) వెంకటప్ప ఎస్సీ కులం ఇతని వృత్తి ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. తన గ్రామంలో కొత్తగా ఇల్లు నిర్మించుకుని అప్పు చేయడంతో అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఎనిమిది గంటలకి బంగారుపాలెం మండలం, రాగిమానుపెంట గ్రామ సమీపంలో గల బాబు నాయుడు మామిడి తోటలో పాయిజన్ తీసుకొని పడి ఉండగా అతనిని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొచ్చి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం చిత్తూరుకి తీసుకు వెళుతుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు చిత్తూరు డాక్టర్లు పరీక్ష చేసి ఆదివారం ఉదయం 10.16 గంటలకు చనిపోయినట్లు రవి భార్య జి. జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగారుపాలెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టీ.ప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## కార్మిక వర్గం కదం తొక్కాలి - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచాలి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ భవనంలో ఏఐటిసి మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి - 8 గంటల పని విధానం కొనసాగాలి అని తెలిపారు. శ్రీకాళహస్తి ఎంఈఓ 2 బాలయ్య ను సస్పెండ్ చేయాలి అని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్మికులకు అండగా అధికారులు నిలబడాలి అని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం 3 వ మహా సభలు జూన్ 15.16 తేదీలలో రెండు రోజుల పాటు కాళహస్తి పట్టణం అంబేద్కర్ భవన్ లో జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం పది గంటలకు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి.. అంబేద్కర్ కి పూలమాలవేసి.. అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీ సాగింది- ర్యాలీకి అగ్ర భాగాన మూడవ మహాసభ సింబాలిక్ గా మూడు జెండాలు ముందు నడువగా అగ్ర నాయకత్వం ముఖ్య అతిథులు బ్యానర్ వద్ద నడిచారు. 300 మంది పైగా కార్మికులు ర్యాలీగా అంబేద్కర్ భవన్ కు చేరుకోవడం జరిగింది. ఈ ప్రదర్శనలో జూలై 9 జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని- కార్మికుల ఐక్యత కొనసాగాలని - కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఎనిమిది గంటలు పనిని కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని నినాదాలతో మారుమోగింది తద నంతరం జండాను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హరినాథ రెడ్డి జెండాను ఆవిష్కరించడం జరిగింది. తరువాత మూడవ మహాసభ ప్రారంభం ఉపన్యాసం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి హరినాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి. రాధాకృష్ణ. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య. జనామాల గురవయ్య. కత్తి రవి. ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మురళి. వైయస్ మనీ. ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ చాముండేశ్వరి. సిహెచ్ శివకుమార్. నియోజకవర్గం నాయకులు కార్తీక్. గోపి శివ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చారులత. నాగరాజు. ప్రవీణ్. శశిరేఖ హరి గోపి శివ నాగభూషణం. గోవర్ధన్. లాజరస్. ఉమా. రాజేశ్వరి పాల్గొన్నారు.



# రావిగుంటపాడులో కోట్లు కొల్లగొడుతున్న మట్టి మాఫియా







(మొదటిపేజీ తరువాయి)

మాయం చేస్తున్నారు ఈ మట్టి మాఫియా బరితెగించి ఆ చేరువు వరదలొస్తే ఎక్కడ ఇబ్బందులు పడతామేమోనని స్థానికులు, రైతులు భయాం దోళన చెందుతున్నారు. మొత్తంగా మట్టి అక్రమ తవ్వకాల మూలంగా వచ్చిన నష్టాన్ని పక్కనపెడితే, ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి.ఎర్రచందనం, గ్రానైటు, ఇసుక తరహాలో మట్టి దందా సైతం నాయుడుపేట చిట్టమూరు పరిధిలోని రావిగుంటపాడు చెరువులో మట్టి మాఫియా పెచ్చరిల్లింది. రెవిన్యూ, ఇరిగేషన్ మట్టి మాఫియా ఇచ్చిన ధన దాహానికి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తూతూ మంత్రంగా పరిమిషన్ తీసుకుని ప్రభుత్వ భూముల్లో ఇష్టారాజ్యంగా మట్టి అక్రమంగా తవ్వేస్తున్నారు. యధేచ్ఛగా సాగర్ మాలా రోడ్డు పేరు పరిశ్రమలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలించి అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారం అక్రమమే కావడంతో ప్రభుత్వానికి నయాపైసా ఆదాయం రావడం లేదు. ప్రకృతి సంపదను కాపాడాల్సిన ప్రభుత్వ శాఖల అధికారులు దోపిడీ దొంగలతో చేతులు కలిపేశారు.. సాగరమాల రోడ్డు ముసుగులో కోట్ల రూపాయలు విలువచే చెరువు మట్టిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. పెద్ద యంత్రాలను వినియోగించి రెండు వందలు వందకు పైగా టిప్పర్లను వినియోగించి కోట్ల రూపాయలు విలువ చేసే రావిగుంట చెరువు మట్టిని అక్రమంగా కొల్లగొట్టేస్తున్నారు. గత మూడు నెలలుగా నాయుడుపేట- చిట్టమూరు మండలాల పరిధిలోకి వచ్చే రావిగుంట చెరువులో అవినీతి దొంగలు రావిగుంట చెరువులో పడి విచ్చలవిడిగా కోట్ల రూపాయలు విలువ చేసే మట్టిని మింగేస్తున్నారు. స్థానికులు ప్రశ్నిస్తే సీఎం మా బంధువు, లోకేష్ అన్న నాకు అన్న ప్రభుత్వ నాది ఏంటో బెదిరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి అనుమతులు లేకుండా కోట్ల రూపాయలు విలువ చేసే మట్టి తవ్వకాలు జరుపుతున్నా ప్రభుత్వ అధికారులు కన్నెత్తి చూడడం లేదు.. దోపిడీ జరిగే ప్రదేశం తమదంటే తమది కాదంటూ దొంగాట ఆడుతున్నారు.. రెవిన్యూ పరిధిలో లేదని ఆ శాఖ అధికారులు చెబుతుంటే.. ఇరిగేషన్ పరిధిలోకి రాదని జలవనరుల శాఖ అధికారులు అమ్యామ్యాలకు తలొగ్గి చోద్యం చూస్తున్నారు. గ్రావిల్ దోపిడీ జరిగే ప్రదేశం ఏ మండలం పరిధిలోకి వస్తుంది అన్న విషయాన్ని పక్కన పెడితే భావితరాలకు అందించాల్సిన ప్రకృతి సంపదను అక్కేటుగాళ్లు బలికి చెరువులు మాయమైపోతున్నాయి. దోపిడీ దొంగలకు పచ్చ జెండా ఊపేసి భారీగా ముడుపులు అందుకొని కంత్రి వ్యవహారాలు సాగిస్తున్నారు.. ఇప్పటికే కోట్ల రూపాయల విలువ చేసే సంపద అక్రమంగా తరలిపోవడం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడింది.. అయినా మేము కళ్ళుండి చూడం.. చెవులు ఉండి వినం.. ప్రజల ఫిర్యాదులను పట్టించుకోము అంటూ మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు అవినీతికేటుగాళ్లకు అడుగులకు మడుగులు ఒత్తుతున్న తీరు ప్రభుత్వ వ్యవస్థలను అపహస్యం చేస్తోంది.. ప్రజలు కూడా అసలు ప్రభుత్వ అధికారులు ఉన్నారా.. అవినీతి అధికారులు ఉన్నారా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ దోపిడీ ఎందుకు అడ్డుకోవడం లేదు..? దోపిడీ రాజ్యంగా దొంగల ముఠా కోట్ల రూపాయలు విలువ చేసే మట్టిని అడ్డగోలుగా దోపిడీ చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడంపై సందేహం కలగక మానదు. కూటమిపాలనలో అవినీతి కేటుగాళ్లు సంపాదన ధన దాహానికి రావిగుంట చెరువు ధ్వంసం అవుతుంటే కళ్ళు లోని కబోది లాగా సంబంధిత అధికారులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు.కూటమిపాలనపై ఇలాగేనా ప్రకృతి సంపదను కాపాడడం అన్న ప్రశ్నలతో పాటు ప్రభుత్వంపై ఉన్న నమ్మకం సన్నగిల్లే విధంగా ప్రజలు ఆరోపణలు చేస్తున్నా దోపిడీ దొంగలలే తమ మద్దతు అన్నట్లుగా అన్ని విధాలా బరితెగించేసిన అవినీతి అధికారులు తీరు ఏమని పొగడాలి.. ఇలాంటి అధికారులు ఇక్కడ ఉంటే ప్రకృతి సంపదకు రక్షణ ఉంటుందా అని స్థానిక ప్రజల ప్రశ్నిస్తున్నారు.ఇందుకోసమేనా వీళ్ళకి లక్షలకు లక్షలు జీతాలు చెల్లిస్తుంది అన్న అభిప్రాయాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు.కోట్లరూపాయల విలువచేసే విలువైన గ్రావిల్ సంపదను అక్రమార్కులు చరపట్టి తీసుకుని వెళుతుంటే పట్టించుకునే వారు లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. పగలు, రాత్రి తేడా లేకుండా రావిగుంట చెరువులో కోట్ల రూపాయలు విలువచేసిన మట్టిని అవినీతి కేటుగాళ్లు చేతిలో పడి రావిగుంట చెరువు మాయమైపోతుంది. భారీ యంత్రాల శబ్దాలతో పాటు రయ్.. రయ్ మంటూ వందల టిప్పర్లు కోట్ల రూపాయలు విలువ చేసే మట్టిని కొన్ని వందల ట్రిప్పుల్లో లోడ్ చేసుకుని వెళుతుంటే ఇదేమి దుర్మార్గం.. ఇదెక్కడి అక్రమం అంటూ ప్రజలు విమర్శలు. ట్రిప్పర్లు వెళ్లే సమయంలో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను అధిక లోడ్లతో వాహనాలు నడుపుతుంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆ స్థానిక గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. దోపిడీ గలతో చేతులు కలిపేసి రూ. కొల్లగొడుతూ కోట్లు మూటగట్టుకునేపనిలోనిమగ్నమైపోయారు అవినీతి తోడేళ్లు .నాయుడుపేట- చిట్టమూరు మండలాల పరిధిలో రావిగుంట చెరువులో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై పలు పత్రికల్లో వరుస కథనాలు వస్తున్న ఇటు మండల అధికారులు కానీ అటు డివిజనల్ అధికారులు కానీ, మరి ఎటు జిల్లా అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులను కాపాడాల్సిన కాపాడాల్సిన ఆయా శాఖల అధికారులు ముడుపుల ఒప్పందా లతో మౌనవహించడం, పత్రికల్లో వార్తలువచ్చినప్పుడు దొంగాట ఆడుతూ చెబుతున్న మాటలు ఆపహాస్యంగా మారిపోయాయి. గ్రావెల్ మాఫియాకు రెవెన్యూ, ఇరిగేషన్, అటవీశాఖ ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు సహకా రం లభిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ దోపిడీ దొంగలతో చేతులు కలిపి అక్రమ సామ్రాజ్యాన్ని విస్తరించే పనిలో ఉన్న అవినీతి అధికారులను సాగనంపితేనే సాధ్యం అవుతుందని ఆయా గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మాముళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవ డంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గోరంత అనుమతి పొంది కొండంత తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారు లు ప్రజాప్రతినిధుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**మాముళ్ల మత్తులో జోగుతున్న అధికారులు...** ఓ వైపు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న మట్టి మాఫియా రావిగుంట చెరువుల్లోని మట్టిని ఇష్టానుసారంగా తోడేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాముళ్ల మత్తులో తూలుతూ పట్టించుకోకపోవడంతో మట్టి మాఫియా పగలూ రాత్రి తేడా లేకుండా భారీ యంత్రాలతో చెరువుమట్టిని తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మట్టి మాఫీ ఆగడాలన్న అరికట్టాలని చెరువులను కాపాడాలని జిల్లా అధికారులను ప్రజలు కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ధ్వజావరోహణంతో ముగిసిన ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకునే వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారని ఐతిహ్యం.

**వైభవంగా చక్రస్నానం...** అంతకుముందు ఉదయం 8-9గంటల మధ్య పల్లకీ ఉత్సవం చేపట్టారు. తదుపరి 9.15 -10.30 వరకు స్నపన తిరుమంజనం, 10.30-10.45 వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం 4- 5గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరిగింది. వాహన సేవలో టిటిడిడిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116